## అడల్ట్స్ ఓన్లీ కథ A



# డ్యూటీ

జె.సునీల్ బాబు

అప్పుడే రౌండ్స్ ముగించుకుని కన్సల్టింగ్ రూమ్ లోకొచ్చి కుర్చీలో వాలింది కిరణ్మయి. నర్స్ గాయత్రి లోపలి కొచ్చి ''ఓ.పి. పంపమంటారా?'' అడిగింది.

ఆమె నిలువుగా తలూపుతున్నప్పుడే టేబుల్ వద్ద సెల్ రింగయ్యింది.

సెల్ చేతిలోకి తీసుకుని నంబర్ చూడటంతోనే పెదాల మీద చిరునవ్వు అప్రయత్నంగానే వెలిసింది.

గాయత్రి డోర్ తెరుచుకుని వెళ్ళిపోయింది.

గ్రీన్ బటన్ ప్రెస్ చేసి ''హాయ్'' అంది కిరణ్మయి.

''ఏం చేస్తున్నావ్?''

''ఓ.పి. చూడబోతున్నాను''

''ఈ రాత్రికి నా బి.పి.ని నీ కౌగిలిలో చుట్టి, పెదవులతో వత్తి చూడాలి''

యామేష్ మాటలు అర్థం కాగానే ఆమెకు మొదట సిగ్గు ముంచుకొచ్చింది. వెనువెంటనే ఆనందంతో గుండె తడబడింది. ''అంటే.. రాత్రికి.. ఈ రాత్రికి మీరిక్కడికి రాబోతున్నారా?''

అవతలివైపు హాయిగా నవ్విన శబ్దం ''అవును. ఎందుకో నిన్ను చూడాలనిపించింది. వెంటనే శెలవు పెట్టేసి బయల్దేరేస్తున్నాను. మరో పది గంటల్లో నీ ముందుంటాను. ఈలోపు ప్రిస్క్రిప్షన్స్ రాయడం మానేసి, వాత్స్యాయన విరచితాన్ని అధ్యయనం చెయ్యి. సరేనా?''

అప్పుడే లోపలికి వచ్చిన పేషెంట్ డ్వాక్టరమ్మ బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కి వుండటం గమనించింది. ఆ పాత పేషెంట్‌కి ఈ కుర్ర డ్వాక్టరమ్మ గురించి ఎంతోకొంత తెలుసు.

'ఈ డ్వాక్టరమ్మ భర్త హైదరాబాద్‌లో పోలీసాఫీసర్. అప్పుడప్పుడూ ఇక్కడికి వచ్చి వెళ్తుంటాడు. బహుశా అతడే ఫోన్‌లో మాట్లాడుతున్నాడనుకుంటా... అయినా ఈ ఉద్యోగాలు, వ్యాపారాల పేరుతో భార్యాభర్తలు దూరంగా వుండడం ఈమధ్య కామనైపోయింది. దానివల్ల వాళ్ళు సంపాదించటమే తప్ప సుఖపడటమేముంటుంది? ఏంటో?' అనుకుంది మనసులో.

పేషెంట్‌ని చూసి కిరణ్మయి ''సర్లే వుంటాను'' అంది.


''వస్తాను'' అని అతడు ఫోన్ కట్ చేసాడు.

అదిగో... అప్పటి నుంచి ఆమె మనసు మనసులో లేకుండా పోయింది.

బయట గంభీరంగా ప్రవర్తించే యామేష్, పడకగదిలోకి ప్రవేశించగానే ఎంత అల్లరి చేస్తాడో తనకే తెలుసు. బెడ్‌రూమ్ తలుపు గడియ పెట్టీపెట్టక ముందే అతడి చేతులు తన నడుమును చుట్టేస్తాయి. అలా తన తనువు మీద వాలిన చేతులు, తలుపు గడియ తెరుచుకునేవరకూ తన వంటిని వదలవు. అందులోనూ అతడికి సంస్కృతంలోనూ కాస్త పరిచయం వుందనుకుంటా, అప్పుడప్పుడు ఏ గ్రంథంలోదో, ప్రబంధంలోదో శృంగార రస శ్లోకాలు వల్లించి, పడకటింటిని సరికొత్త రససామ్రాజ్యంగా మార్చేస్తుంటారు.

ఒకరోజు అతడు తన నుదుట ముద్దుపెట్టాక పలికాడు ''లలాటాలక కపోలనయన వక్షస్తన, ఓష్ఠాంతర్ముఖేషు చుంబనమ్''

తనెంతో అమాయకంగా అడిగింది ''అంటే అర్థమే



మిటండీ?''

''ముద్దులు పెట్టుకోగలిగిన ప్రదేశాలు ఎనిమిది. అవి నుదురు, ముంగురులు, బుగ్గలు, కళ్ళు, వక్షస్థలం, ఎదపొంగులు, పెదవులు, నాలుక''

తనింకా అమాయకంగా ప్రశ్నించింది ''ఊరు సంధి, బాహు, నాభిమూలేషు లాటానమ్ అని కూడా అన్నారనుకుంటా కదండీ''

అతడొక్కక్షణం అదిరిపడ్డాడు. తనకేసి ఆశ్చర్యంగా చూసాడు. ''నీకు..నీకూ ఈ శ్లోకాలు...?'' నోట మాట రావడం లేదు.

''మీరు అప్పుడప్పుడు చదివే శాస్త్రం, ఎప్పుడో ఓసారి నేనూ తిరగేసాను'' అంటూనే తను మరో వైపు తిరిగింది.

''అమ్మదొంగా..'' అంటూ అతడు తన చుట్టూ చేతులేసి దగ్గరగా లాక్కున్నాడు.

అలాంటి మధురానుభూతులెన్నో మనసులో పదిలంగా వున్నాయి. ఆ అనుభూతులను ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటూనే కిరణ్మయి ఓ.పి. పూర్తి చేసింది.

సమయం దగ్గరయ్యే కొద్దీ అతడు వస్తున్నాడన్న సంతోషం ఎదురుచూపులుగా మారింది. అభిసారికలా వాకిట నిలబడీ ఎదురుచూడకపోవచ్చుగానీ, తలుపుచప్పుడైతే చాలు, అతడేననుకొంటూ, చప్పున తలతిప్పి చూసేది.

ఎంతో సమయం ఎదురుచూపుల తర్వాత యామేష్ వచ్చాడు. హాల్లోనే చేతులు సాచి తన కౌగిలిలోకి ఆహ్వానించాడు.

ఆమె అతడి కౌగిలిలో ఒదిగిపోయింది. ఆ కౌగిలిలో ఏదో తెలియని అనుభూతి. ఆ అనుభూతిని వర్ణించడమూ కష్టమే! అది ఆనందమా? పరవశమా? సర్వం మరిచేలా చేసే మైమరపా? ఏమిటీ! స్త్రీ పురుషుల స్పర్శతో జనించే ఆ అనుభూతికి అర్థం ఏమిటి?


చాలాసేపు బిగి కౌగిలిలో వుండిపోయాక, ఆమే తనను తాను కంట్రోల్ చేసుకుంటూ దూరంగా జరిగింది. అతడి పక్కనే వున్న లగేజీ అందుకుంటూ చెప్పింది. ''ప్రయాణం చేసి వచ్చారు. ముందు స్నానం చేసి రండి''

''నిద్ర సుఖమెరుగదు, ఆకలి రుచెరుగదు, ఆత్రం సమయం, సందర్భం చూడదు. కాబట్టే....'' అంటూ అతడు తన మీదకు రాబోతుంటే, ఆమె అతడిని దూరంగా నెట్టేంది.

''ముందు స్నానం, ఆ తర్వాత భోజనం, చివరగా..'' చెప్పడానికి ఆమెకు సిగ్గు ముంచుకొచ్చింది.

## లక్కీ నమిత

**తెలుగు తమిళ చిత్రాల్లో నాయికగా నటించిన నమిత ఆమధ్య బాగా లావైపోవడంతో అవకాశాలు తగ్గాయి. అయితే స్లిమ్‌గా అయేందుకు తన వంతు కృషి మొదలెట్టింది కూడా. నమిత సన్నబడ్డం సంగతి అలా వుంచితే- ఆమె కెరీర్ మలుపు తిరుగుతున్న విషయాన్ని చెప్పుకోవాలిప్పుడు. నమితకి ఇప్పుడు ఓ హాలీవుడ్ చిత్రంలో నటించే చాన్స్ వచ్చిందిట. ఇంటర్నేషనల్ స్థాయిలో స్టార్‌గా మారుతున్న నమిత నిజంగా లక్కీయే మరి!**



ఏ మూడ్‌లో వున్నాడో ఏమో యామేష్ ''సరే'' అంటూ ముందుకు నడిచాడు.

స్నానం, భోజనం ముగిసాక దంపతులిద్దరూ పడకగదిలో ప్రవేశించారు. అతడిక క్షణం ఆలస్యం చేయలేదు.

ఆమెను దగ్గరగా లాక్కుని, చెవిలో గొణిగాడు. ''చీర కట్టేవిధం అంటుంటారు, ఆడవాళ్ళు అందంగా చీరకట్టడం ఒక ఆర్ట్ అట. మరి పురుషులు నేర్చుకోవలసిందేమిటో తెలుసా?''

''ఏమిటి?'' అతడి చేతులు కుచ్చెళ్ళు మీద కదలాడుతుంటే, వాటిని అడ్డుకుంటూనే అడిగింది కిరణ్మయి.

''చీర విప్పే విధం!..చీర కట్టడం ఒక ఆర్ట్ అనుకుంటే, చీర విప్పడం ఒక గొప్ప టెక్నిక్‌తో కూడుకున్న ఆర్ట్. ఈ ఆర్ట్ వంటపట్టని మగాడు, పడకటింటి సామ్రాజ్యంలో పరిపూర్ణంగా ఆనందించలేడు''

అడగాలని వున్నా, అడగకూడదనే అనుకుంది. కాని అడక్కుంటే, చేయక ఆగిపోతాడేమోనని అడిగిందేసింది. ''కొంపదీసి ఆ గొప్ప టెక్నిక్‌తో కూడుకున్న ఆర్ట్‌ని ఇప్పుడు నాకు చూపిస్తారా ఏంటి?''

''నా ఆర్ట్ నీకు చూపించాలనే కదా, డ్యూటీ వదిలి ఈ బ్యూటీ దగ్గరకు పరుగెత్తుకొచ్చింది'' అని అతడు అంటుండగానే ఆమె చీర పురుషుడి హస్తకళకు దాసోహం అన్నట్టు నేలకు కుప్పలా జారింది.

ఆమె ఇక ఆగలేక, సిగ్గును దాచుకోలేక అతడి మెడను గట్టిగా పట్టేసుకుంది.

మోహం, ఆవేశం కలిసిపోయి, కాలం మరిచిపోయే స్థితికి చేరుతుంటే, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడేలా ఇంటర్‌కమ్ మ్రోగింది.

యామేష్ చిరాగ్గా అటు చూసాడు. ఆమెను వదలకుండానే గొణిగాడు. ''ఈ రాత్రి డిస్టర్బ్ చేయొద్దని నీ స్టాఫ్‌కి చెప్పలేదా?''

ఆమెకూ అతడిని వదలాలని లేదు. కానీ ఫోన్ మ్రోగుతూనే వుంది. అయిష్టంగా జరుగుతూ, అతికష్టంమీద చెప్పింది. ''మరీ ఇంపార్టెంట్ అయితే తప్ప ఫోన్ చేయొద్దని చెప్పాను''

''సర్లే! ఆ ఫోన్‌ని అలా మ్రోగనివ్వు''

''ఏదో ముఖ్యమైన కేసయి వుంటుంది''

ఆ మూడ్‌లోంచి బయటకొస్తూ, ఆమెను వదలడం ఎంతో కష్టంగా అనిపించింది అతడికి ''హు! సరే! ఆ ఫోన్ చూడు.''

కిరణ్మయి ఇంటర్‌కమ్ దగ్గరగా నడిచింది.

యామేష్ పదడుగుల దూరంలో నిలబడి ఆమెనే చూస్తున్నాడు. ఇంటర్‌కమ్‌లో ఏం చెపుతున్నారో తెలియకపోయినా, భార్య ముఖంలో కదలాడే భావాలు చూస్తుంటే, ఆమె చాలా ఇబ్బందిపడిపోతున్నట్టుగా అనిపించింది.

కిరణ్మయి ఫోన్ పెట్టేసింది అతడికి దగ్గరగా వచ్చాకే తల దించుకుని పలికింది. ''ప్రెగ్నెన్సీ కేసు- పెయిన్స్ స్టార్టయిపోయాయి. పొజిషన్ క్రిటికల్‌గా వుంది కాబట్టి, నన్ను వెంటనే రమ్మని ఫోన్..''

అతడు ఆమెకు దగ్గరగా వచ్చి భుజం మీద చెయ్యేసి చెప్పాడు- ''అర్ధగంటాగి వెళ్ళొచ్చులే''

''నేను మీతో కలిసి సుఖపడుతున్న సమయంలో కూడా ఆ అమ్మాయికి ఏమవుతుందో నన్న ఆలోచన మనశ్శాంతిగా వుండనివ్వదు. మనశ్శాంతిగా పొందలేని సుఖం అనుభూతిగా మిగుల్చుకోలేం. అపరాధ భావనతోనే తలచుకుంటాం..''

అతడు మాట్లాడలేదు.

ఆమె చీర అందుకుంది. అతడి చుబుకం పట్టుకుని ''ప్లీజ్'' అంది.

''ఇట్సాల్ రైట్'' అతడు నీరసంగానే పలికాడు. కిరణ్మయి చీర చుట్టుకుని గదిలోనుంచి బయటకెళ్ళిపోయింది.

★ ★ ★

కడుపులోని బిడ్డ అడ్డం తిరగడంతో సిజేరియన్ చేసి, ఇంటికి చేరుకునేసరికి రాత్రి రెండయ్యింది.

ఆమె పడకగది తలుపు తెరుచుకుని అటు చూస్తే యామేష్ గాఢ నిద్రలో వున్నాడు. తనూ బాగా అలసిపోయింది. అతడిని నిద్రలేపడమూ ఇష్టం లేకపోయింది. అందుకే అతడి పక్కనే నడుము వాల్చింది. క్షణాల్లో నిద్రపట్టేసింది.

హఠాత్తుగా మెలుకువొచ్చాక యధాలాపంగా పక్కకు తిరిగి చూస్తే బెడ్‌మీద యామేష్ లేడు. బాత్‌రూమ్‌కి వెళ్ళాడేమోననుకుని అటు చూసింది. బాత్‌రూమ్ గడియవేసే వుంది.

ఆమె అదిరిపడి లేచింది. కిటికీ దగ్గరగా వెళ్ళి కర్టెన్స్ తొలగిస్తే సూర్యకిరణాలు వేగంగా వచ్చి లోపల వాలాయి. బెడ్‌రూమ్ తలుపులు తెరిచి హాల్లోకి వచ్చింది. అటు చూస్తే, భర్త సూట్‌కేస్ అక్కడ లేదు. అప్పుడు... అప్పుడొచ్చింది ఆమెకు ఆ అనుమానం. ఆలస్యం చేయకుండా సెల్ తీసి రింగ్ చేసింది. చాలాసేపు రింగయ్యాక యామేష్ లిఫ్ట్ చేసాడు. ''ఎక్కడున్నారు?''

''కారులో.. హైదరాబాద్‌కి వెళ్తూ..''

కిరణ్మయికి ఒక్కసారి గుండె ఆగి అలా కొట్టుకుంది ''కనీసం నాకు చెప్పకుండా..''

ఫోన్ కట్ అయింది. అతడికి కోపం వచ్చిన విషయం ఆమెకు అర్ధమయింది. 'ఛా! ఎన్నో రోజుల తర్వాత అతడు తన కోసం వస్తే.. నిరాశపరిచింది. కానీ.. డ్యూటీ... అదీ ముఖ్యమేగా! అందులోనూ ఇతరుల ప్రాణాలను కాపాడే వృత్తిలో వున్నపుడు.. ఓ పోలీసాఫీసర్‌గా వుండి అతడు ఆ మాత్రం అర్థం చేసుకోకపోతే ఎలా?'

'సర్లే! రెండు రోజుల్లో తనే హైదరాబాద్ వెళ్తే సరి' మనసులోనే నిర్ణయించుకుంది కిరణ్మయి.

★ ★ ★

తలుపుతీసిన యామేష్ ఆశ్చర్యపోయాడు. ''ఏయ్! నువ్వు...నువ్వు చెప్పకుండా ఇలా..''

కిరణ్మయి సూట్‌కేస్ పక్కన పడేసి భర్త భుజాల మీద చేతులేసింది ''మరి అయ్యగారి కోపం తీరాలంటే, హఠాత్‌గా ప్రత్యక్షం కావాలి కదా?''

తన కోపం అలా వర్కవుట్ అయినందుకేమో యామేష్ ముఖంలో సంతోషం కదలాడింది.

ఆమె రిఫ్రెష్ అయ్యాక ఇద్దరూ కలిసి రెస్టారెంట్‌కి వెళ్ళి భోంచేసి వచ్చారు.

ఇద్దరూ ఎప్పటి నుంచో ఆవేశం అదుపు చేసుకుంటున్నారేమో, పడకగదిలో ప్రవేశించాక అరక్షణం కూడా వృధా చేయదలుచుకోలేదు.

యామేష్ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

ఆ స్పర్శకే పులకించిపోయినట్టు, తనువంతా కదిలిపోతుండగా మరో లోకంలో వున్నట్టుగా గొణిగింది ''స్పృష్టకం''

ఆమె తనువులోని స్పందనకే తప్ప, ఆమె ఏం మాట్లాడిందో అతడు వినిపించుకోలేదు. మెల్లగా దగ్గరకు తీసుకున్న అతడు ఆమెను మరింత గట్టిగా ఎముకలు విరిగేలా హత్తుకుపోసాగాడు.

కిరణ్మయి అతడి వీపు చుట్టూ చేతులు వేసి, తనలో మరింత కలిపేసుకుంటూనే, అతడి చెవి కొరికి చెప్పింది ''విద్ధకం''

అప్పుడే మొదటిసారి యామేష్ భార్య మాట విన్నాడు. 'ఏదో అన్నదిలే' అన్నట్టు తన పనిలో తాను పడిపోయాడు. ఆమె తనువంతా చేతులతో రుద్దేస్తూ ముద్దులు కురిపించేస్తుంటే ఆమె మరోసారి మాట్లాడింది ''ఉద్ఘృష్టకమ్''

యామేష్ ఈ లోకంలో లేడు. ఆమెలో పూర్తిగా కలిసిపోవాలని, తమ మధ్య గాలి కూడా చొరబడకూడదన్న కాంక్షతో పక్కనే వున్న గోడకు ఆమెను తాకించి, ఏదేదో చేసేస్తున్నాడు.

ఆమె కిల కిలా నవ్వింది. ''పీడితకం'' అంది.

అప్పటివరకూ ఆమె ఏదో గొణుగుతుందని అనుకున్నాడుగానీ, అప్పుడే అతడికి అనుమానం వచ్చింది. ఆ పదాలు తనకు తెలిసినట్టుగా అనిపించింది. చప్పున కాస్త దూరంగా జరిగి ముఖంలో ముఖం పెట్టి అడిగాడు-

''నువ్విప్పుడేమన్నావ్?''

''స్పృష్టకం, విద్ధకం, ఉద్ఘృష్టకమ్, పీడితకమ్''

''ఇవి ఆలింగనాలు. అంటే... కౌగిలింతల పేర్లు కదూ?''

అతడు ఆమెను నొక్కిపట్టే వున్నాడు. అతడి చేతులు ఆమె చేతులను, పాదాలు కాళ్ళను రాపాడిస్తున్నాయి. ఆమె చెప్పింది ''అవును! ఒకరినొకరు మృదువుగా స్పృశించడం, స్పృష్టకం, ఒకరినొకరు గట్టిగా నొక్కుకోవడం- విద్ధకం, గట్టిగా రాపాడించుకోటం- ఉద్ఘృష్టకమ్, ఆధారం చూసుకుని హత్తుకోవడం- పీడితకమ్''ఆ స్థితిలో కూడా అతడు ఆశ్చర్యపోయి ''బాప్‌రే! కామసూత్రాల్ని ఔపోసన పట్టేసినట్టున్నావ్''

''అవును! మిమ్మల్ని స్వర్గపుటంచులకు తీసుకెళ్ళడానికి అది అవసరమనిపించింది'' ఆమె కిలకిలా నవ్వింది. అతడికి పిచ్చెక్కిపోయింది. చేతులు ఆమెను వివస్త్రను చేయబోతుంటే..

సరిగ్గా అప్పుడే... సెల్‌ఫోన్ మ్రోగింది.

రసయోగంలో మునిగిన మునికి తపోభంగం అయినట్టు అతడు తల తిప్పి చూసాడు. రసభంగం జరిగాక, ఆ ఇబ్బందికి కారణం తెలుసుకోవాలన్నట్టుగా అటు నడిచి సెల్‌ఫోన్ బటన్ నొక్కాడు.

అవతలివైపు నుండి వినిపించిన మెసేజ్ కారణం కాబోలు, అతడి ముఖం తెల్లగా పాలిపోయింది. అక్కడి నుంచి అడుగు కూడా ముందుకేయలేనట్టు అక్కడే నిలబడిపోయాడు.

భర్త పరిస్థితి చూసి, ఆమె అడుగు ముందుకేసింది. దగ్గరగా వచ్చాక భుజం మీద చెయ్యేసి అడిగింది. ''ఏమయ్యింది?''

అతడు గొంతు విప్పడానికి చాలా కష్టపడ్డాడు. ''ఇక్కడే...నా సర్కిల్‌లోనే కమర్షియల్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం జరిగింది. నేను..నేను వెంటనే వెళ్ళాలి..''

''వెళ్ళి రండి'' క్షణం ఆలస్యం చేయకుండా అంది కిరణ్మయి. యామేష్‌కి ఆ క్షణం తను ఆమె డ్యూటీకి అడ్డు వెళ్ళడం, కోపం తెచ్చుకుని చెప్పకుండానే సిటీ వచ్చేయటం గుర్తుకు వచ్చింది. అందుకే గొణిగినట్టుగా ''సారీ'' అన్నాడు.

''సారీ ఎందుకు? మనం బాధ్యత కలిగిన వృత్తుల్లో వుంటున్నాం. శృంగారం అద్భుతమైనదే. కానీ మన బాధ్యత మరింత గొప్పది. అందుకే మనలాంటి వారికి డ్యూటీ ఫస్ట్, రొమాన్స్ నెక్స్ట్ అవుతుంది. అందుకు మనం అప్పుడప్పుడు డిసప్పాయింట్ అయినా, అంతలోనే వృత్తి బాధ్యత గుర్తుకు తెచ్చుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం మానవత్వం వున్న మనుష్యులం అనిపించుకుంటాం. అన్నట్టు నేను మరో వారం ఇక్కడే వుండబోతున్నాను... సరేనా?'' అంది అతడి నుదుట ముద్దుపెడుతూ.

యామేష్ సంతోషంగా బయటకు నడిచాడు.

☆